గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ ఎస్.రవికుమార్

సివిల్ రివిజన్ పిటిషన్ నెంబరు.89/2015

ఉత్తర్వు:

రెండవ అదనపు జిల్లా జడ్జి, పశ్చిమ గోదావరి జిల్లా, ఏలూరు, యొక్క ఓ.ఎస్.నెం.119/2012లో తేది.10-11-2014 నాటి ఉత్తర్వుకు వ్యతిరేకముగా ఈ రివిజను దాఖలైనది.

2. పైన చెప్పిన ఓ.ఎస్.నెం.119/2012లో, ప్రస్తుత రివిజన్ పిటిషనరు ప్రతివాది, అది సొమ్ము రాబట్టుటకు వేయబడినది. పేర్కొన్న దావాలో విచారణ మొదలైనది, మరియు పి.డబ్ల్యు-1 యొక్క ప్రతి-పరీక్ష సమయంలో, సంస్థ రిజిస్ట్రేషన్ మరియు దావా వేయుటకు పి.డబ్ల్యు-1 యొక్క అర్హత గురించి కొన్ని ప్రశ్నలు వేయుట గురించి, వాది యొక్క న్యాయవాది అభ్యంతరము తెలిపెను మరియు అట్టి అభ్యంతరమును విచారణ కోర్టు సమర్థించెను మరియు ఆ ఉత్తర్వు ప్రస్తుతం సవాలు చేయబడినది.

3. 27-02-2015న, అందినట్లుగా తెలియచేయుటతో పాటుగా రిజిస్టరు పోస్టు ద్వారా ప్రతివాదికి నోటీసు వ్యక్తి గతంగా పంపుటకు, ఈ కోర్టు అనుమతించినది.పిటిషనర్ తరపు న్యాయవాది 16.03.2015 న దాఖలు చేసిన మెమోలో తేదీ . 27.02.2015 నాటి ఉత్తర్వులను అనుసరించి, అతను రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా రసీదుతో నోటీసు జారీ చేసాడు మరియు మెమోతో పాటు అందచేసిన పోస్టల్ రసీదును దాఖలు చేశాడు.పోస్టల్ లో తిరిగి వచ్చిన రసీదును బట్టి 06-03-2015న పంపినట్లు మరియు ప్రతివాది దానిని అందుకొనెను.

5. రివిజన్ పిటిషనరు యొక్క న్యాయవాది వాదన వినినాము.ప్రతివాది తరపున ఎవరూ హాజరుకాలేదు.

6. సంస్థ ద్వారా దావా వేయబడెననియు మరియు దావాతో పాటు సంస్థ నమోదు ధృవ పత్రము వేయబడలేదని, రివిజన్ పిటిషనరు యొక్క న్యాయవాది పేర్కొనెను.పి.డబ్ల్యు-1 సాక్షి బోనులోనికి ప్రవేశించిన తరువాత మాత్రమే, అది కూడా అతని ప్రతి-పరీక్ష వాయిదా వేయబడిన తరువాత ,26-09-2014న సంస్థ నమోదు ధృవ పత్రమును ఎగ్జిబిట్ ఎ-12గా గుర్తించబడినది.దావా వేసిన తేది నాటికి సంస్థ మూసివేయబడినదని, పి.డబ్ల్యు-1 ప్రతి-పరీక్షలో పేర్కొన్నప్పుడు, ప్రత్యర్థి న్యాయవాది అయినటు వంటి వాది తరపు న్యాయవాది, నమోదు మరియు పి.డబ్ల్యు-1 యొక్క దావా వేయుటకు సామర్థ్యలకు సంబంధించి నిర్ధిష్ట వాదన లేదను కారణముపై అటువంటి ప్రశ్నలు వేయుటకు వ్యతిరేకించెను. మరియు విచారణ కోర్టు అభ్యంతరమును సమర్ధించెను. పి.డబ్ల్యు-1 దావావేయు తేది నాటికి సంస్థ లేదని, అంగీకరించినప్పుడు, దానికి ఇంకా విచారణ కావల్సి యుండునని, మరియు ఆ కారణము వలననే, ఇతర ప్రశ్నలు వేయబడలేని ఆయన పేర్కొనెను. కానీ వ్రాతపూర్వక వాగ్మూలములో ఎటువంటి వాదన లేదను కారణముపై ఎదిరి పక్షము యొక్క అభ్యంతరము సమర్ధించబడినది.

7. నేను, సాక్ష్య పత్రములను మరియు సవాలు చేయబడిన ఉత్తర్వును పరిశీలించినాను. పి.డబ్ల్యు-1 యొక్క సాక్ష్యాలును బట్టి, ప్రధాన పరీక్ష తరువాత సంస్థ నమోదు ధ్రువ పత్రము 26-09-2014న మాత్రమే దాఖలు చేయబడినది మరియు ప్రతి-పరీక్షలో, దావావేసిన తేది నాటికి, సంస్థ మూసి వేయబడినది. వ్రాతపూర్వక వాగ్మూలమును బట్టి, వాది ఒక నమోదైన సంస్థ అను ఆరోపణను ప్రతివాది తిరస్కరించెను, అందువలన వాది ఒక నమోదైన సంస్థ అనునది మరియు దావా వేసిన తేది నాటికి అది చట్టపరమైన ఉనికి అని నిరూపించవల్సిన బాధ్యత వాదిపై ఉన్నది.ప్రతి-పరీక్షలో ఉండగా, దావా వేసిన

తేది నాటికి, సంస్థ యొక్క ఉనికిలో లేకపోవుట గురించి ఒక నిర్ధిష్టమైన ఒప్పుదల ఉండగా, రివిజన్ పిటిషనరు యొక్క న్యాయవాది సరిగానే సూచించినట్లుగా, సంస్థ యొక్క మూసివేత తేది, సంస్థ యొక్క భాగస్తులు మొదలగు మరియు పి.డబ్ల్యు–1 యొక్క సామర్ధ్యము మరియు దావా వేసిన తేది నాటికి సంస్థలో అతని హోదా గురించి  స్పష్టత కావల్సియుండును.దావాను నిర్వహించబడుటకు గురించి ఎటువంటి వ్యాజ్యము లేదను కారణముపై విచారణ న్యాయమూర్తి వాది యొక్క అభ్యంతరమును సమర్ధించెను. పునర్విమర్శ పిటిషనర్ తరపు న్యాయవాది సరిగ్గా ఎత్తి చూపినట్లుగా, సంస్థకు సంబంధించి సాక్షిని మరింత క్రాస్ ఎగ్జామినేషన్ చేయడం వల్ల దావా దాఖలు చేసిన తేదీ నాటికి సంస్థ ఉనికిలో లేదని సాక్షి ఇచ్చిన సమాధానంలో మాత్రమే సంభవించింది.ప్రతి–పరీక్ష యొక్క ఉద్ధేశ్యము నిజాన్ని రాబట్టుట మరియు అటువంటి ప్రక్రియ కొరకు, కొన్ని సందర్భములలో ప్రతివాదనలో వెల్లడి కాని కొన్ని ప్రశ్నలు వేయవల్సి యుండును. అందువలన, దావా తేది నాడు సంస్థ ఉనికి లేకపోవుట అను పరిస్థితిని విచారణ కోర్టు ఊహించి యుండవల్సినది మరియు కక్షిదారుల మధ్య వ్యాజ్యమును పరిష్కరించుటకు, వాస్తవములను ఇంకా స్పష్టీకరణ చేయుటకు ప్రతివాదిని అనుమతించవల్సియుండెను.

8. ఈ కారణముల వలన,పి.డబ్ల్యు–1 యొక్క ప్రతి–పరీక్షను కుదించుటలో, విచారణ కోర్టు తప్పు చేసినదని నా యొక్క అభిప్రాయము, మరియు అందువలన విచారణ కోర్టు యొక్క ఉత్తర్వు రద్దు చేయవల్సియున్నది.

9. ఆ ప్రకారంగా, సివిల్ రివిజన్ పిటిషనరు అనుకూలంగా పరిష్కరించబడినది, మరియు సవాలు చేయబడిన 10–11–2012 నాటి ఉత్తర్వు రద్దు చేయబడినది.సంస్థ నమోదు మరియు పి.డబ్ల్యు–1 యొక్క సామర్ధ్యము, మేరకు, సంబంధించి సాక్షిని ప్రశ్నించుట ద్వారా ప్రతి–పరీక్ష చేయుటకు, సంస్థ తరపున దావా వేయుటకు ప్రస్తుత రివిజన్ పిటిషనర్ను అనుమతించవలెనని విచారణ కోర్టు ఆదేశించబడినది. ఖర్చుల గూర్చి ఉత్తర్వులు లేవు.

ఇతర పిటిషన్లు ఏవైన పెండింగులో ఉంటే అది ముగించబడినది.

ఎస్. రవి కుమార్, న్యాయమూర్తి

తేదీ: 24.03.2015